క్లుప్తంగా

ఘనంగా లింగమయ్య స్వామి తిరునాల

కొండాపురం : మండల పరిధిలోని చౌటిపల్లె పునరావాస కాలనీలో గురువారం లింగమయ్యస్వామి తిరునాలలో వేలాది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. లింగమయ్య తిరునాలకు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి హాజరై పెద్దమ్మతల్లి, లింగమయ్యస్వామిలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చౌటిపల్లె గ్రామానికి చెందిన సాయికుమార్‌రెడ్డి ఇచ్చిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సుబ్బరాయుడు, పి.నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, వై.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బయో కెమిస్ట్రీలో డాక్టరేట్


నరేష్‌కుమార్

వేంపల్లె : శాంతిరాం మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వేంపల్లె పట్టణానికి చెందిన ఎం.నరేష్‌కుమార్‌కు ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లోని ఫ్యాకల్టీ ఆఫ్ మెడికల్ సైన్స్ రామా యూనివర్శిటీ వారు పీహెచ్‌డీ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. మెడికల్ బయో కెమిస్ట్రీ విభాగంగా 'కో రిలేషన్ ఆఫ్ సూపరాక్సైడ్ డిస్ముటేజ్ జీన్ పాలిమార్ఫిజం విత్ తోటల్ యాంటీ ఆక్సిడెంట్ కెపాసిటీ ఇన్‌టైప్ 2 డయాబెటిక్ పేషెంట్స్' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనా గ్రంథానికి (రీసెర్చ్)పై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్‌డీ) వచ్చిందన్నారు.

క్రీడల్లో ప్రతిభ చూపాలి


జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వేంపల్లె : విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తి చూపి మంచి ప్రతిభను చూపాలని వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమరనాథరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాప్ ఆదేశాల మేరకు జరిగిన షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లాస్థాయి జట్టుకు కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన జట్ల క్రీడాకారులకు తన తండ్రి ఎస్.ఓబుళరెడ్డి జ్ఞాపకార్థం క్రీడా దుస్తులను పంపిణీ చేసినట్లు అమరనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షూటింగ్ బాల్ పోటీలలో విద్యార్థులు బాగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నిత్య పూజయ్య, పీడీ తేజేంద్ర, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

స్వామి వివేకానంద అడుగు జాడలలో నడవాలి


మాట్లాడుతున్న ఎంఈఓ వీరారెడ్డి

వేంపల్లె : ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద అడుగు జాడలలో నడవాలని ఎంఈఓ వీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక వేంపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్ అధ్యక్షతన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గంగా రూరల్ ఎన్విరాన్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ, కడప నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ వివేకానందస్వామి దేశానికి అందించిన సేవలపై వివరించారు. అంతకముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు లక్ష్మీప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు శివకృష్ణ, రిటైర్డు అధ్యాపకుడు గంగాధరరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

కడప కోటిరెడ్డి సర్కిల్ : కడప నగరంలోని ఎర్రముక్కపల్లెలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.కవిత గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఉచిత న్యాయ సహాయం, రక్షణ, సలహా వ్యవస్థ గురించి ఆమె వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 14567 నెంబరుపై అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించాలని ఆమె కోరారు.

రైతు కుటుంబాలకు అండగా ప్రభుత్వం

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : వ్యవసాయంలో తీవ్ర నష్టాలకు గురై అప్పుల బాధను తాళలేక ఆత్మహత్యకు పాల్పడే రైతు కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లె మండలం ముతుకూరు గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలలో ఎంపీ పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఆ గ్రామంలో ఉన్న నూతన ఆర్‌బీకే కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ద్వారా ప్రజలకు అందించిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలలో పలు సమస్యలు స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్, డ్రైనేజీ, వాటర్ ట్యాంక్, పొలాలకు రోడ్లు, మురుగువల్ల ఇబ్బంది తదితర సమస్యలకు వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల లోగిళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు వెలుగులు నింపాయన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. తాము రాజీకాయలు చేయమని, కులాలు, మతాలు చూడమని అర్హత ఉంటే చాలు పథకాలు అందిస్తామని వివరించారు. అర్హులుగా ఉండి నేటికి పథకాలు అందని వారు ధృవీకరణ పత్రాలతో నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే సమస్యలు పరిష్కారమయ్యేందుకు సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.5 లక్షల సీఎం సహాయ నిధి అందేదని.. అది కూడా పరిహారం కోసం మృతుల కుటుంబీకులు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో రైతుల కష్టాలు స్వయంగా చూశారని.. గత్యంతరంలేని పరిస్థితులలో ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాల కన్నీటి గాథలను విన్నారన్నారు. దీంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు పరిహారం రూ.5లక్షల నుంచి రూ.7లక్షలకు పెంచి అందిస్తూ అండగా ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, డీఈ శ్రీకాంత్, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఏఓ రాజేంద్ర ప్రసాద్, హెచ్ఓ రెడ్డయ్య, ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎం బాలస్వామి, పీఆర్ డీఈ రవిచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రెడ్డి, సర్పంచ్ కుమారి, ఎంపీటీసీ చంద్రఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రగోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పెద్ద రామిరెడ్డి, సీఐ గోవిందరెడ్డి, ఎస్ఐ తిరుపాల్ నాయక్, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంపీ చొరవతో ముంపు రైతులకు న్యాయం

సింహాద్రిపురం : లోమడ చెరువు కింద ముంపునకు గురైన లోమడ, రావులకొలను రైతులకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చొరవతో పరిహారం మంజూరైందని.. దీంతో వారికి న్యాయం జరిగిందని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు, తహసీల్దార్ మహబూబ్‌బాషాలు ముంపు రైతులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోమడ చెరువు కింద లోమడ, రావులకొలను రైతుల భూములు ముంపునకు గురై నష్టపోతున్నామని గత ప్రభుత్వ హయాం నుంచి రైతులు విన్నవిస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారన్నారు. ముంపు గ్రామాల రైతులు ఈ విషయాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి రైతులకు న్యాయం చేశారన్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ లోమడ చెరువుకు సంబంధించి రెండు గ్రామాల రైతులకు సుమారు 255 ఎకరాలకుపైగా ముంపునకు గురవుతోందన్నారు. కార్యక్రమంలో రావులకొలను సర్పంచ్ మహేశ్వరరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ షేక్షావలి, వీఆర్ఓలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి


కుళాయప్పస్వామి పీర్లచావిడిని ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కులమతాలకతీతంగా ఆలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నగరిగుట్టలోని సున్నంబట్టీ వీధిలో రూ.7.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గూగూడు కుళ్లాయప్పస్వామి పీర్లచావిడిని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అలాగే రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే ఆలయాలకు మహార్దశ పట్టిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, వైఎస్సార్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, ఆలయాల చైర్మన్లు సుధీకర్‌రెడ్డి, బ్యాటరీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు లింగాల రామలింగారెడ్డి, పద్మనాభరెడ్డి, రవి, వేమనారాయణ, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌పై భార్య ఫిర్యాదు

కడప అర్బన్: కడప నగరంలోని తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో మరియాపురంలో నివాసం వుంటూ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జోహన్నెస్‌పై అతని భార్య అరుణ చేసిన ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి సీఐ ఉలసయ్య ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు. జోహాన్నెస్‌తో అరుణకు వివాహమై 20 సంవత్సరాలైంది. వీరికి నలుగురు సంతానం. ఇటీవల కడపలో రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు జోహాన్నెస్ ఓ కేసులో నిందితుడిగా వుండి, జైలుకు వెళ్లి వచ్చాడు. ప్రస్తుతం అతను సస్పెన్షన్‌లో ఉన్నాడు. కాగా కొన్ని రోజుల నుంచి భార్యను వేధించసాగాడు. దీంతో భార్య అతని వేధింపులకు తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

వివాహిత అదృశ్యం

కడప అర్బన్: కడప నగరంలోని రిమ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుడ్డాయపల్లెలో నివాసం వుంటున్న అమరేశ్వర్‌రెడ్డి, తన భార్య లలిత (19) ఈనెల 18 నుంచి కనిపించడంలేదనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైదుకూరుకు చెందిన లలిత, తన తల్లిదండ్రుల వద్దకు 10 రోజుల క్రితం వెళ్లి, రెండు రోజుల క్రితం మరలా భర్త వద్దకు వచ్చింది. ఈ నెల 18న ఉదయం 9గంటలకు తాను కడప నగరంలో డిగ్రీ చదువుతున్న కళాశాలకు వెళ్లివస్తానని చెప్పి ఇంటికి రాలేదు. దీంతో తన భార్య ఇంటికి రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రిమ్స్ సీఐ రామచంద్ర ఆధ్వర్యంలో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హజ్‌హౌస్‌ను సంరక్షించాలి

కడప రూరల్ : కడప నగర సమీపంలో నిర్మించిన హజ్‌హౌస్‌ను సంరక్షించాలని ముస్లిం నేతలు కోరారు. గురువారం రాత్రి స్థానిక షాహీ బాక్వెంట్ హాలులో తన్వీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ప్రజలు భయాందోళన చెందొద్దు


మాట్లాడుతున్న పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు

వేంపల్లె : గత మూడు రోజులుగా వేంపల్లె పట్టణంలో వాహనాలు దగ్ధమవుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంపై ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం రాత్రి స్థానిక వేంపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణ ప్రజలందరూ తమ వాహనాలను సురక్షిత ప్రాంతాలలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ వరుస ఘటనలపై పలు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని.. వారిని విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మానసిక స్థితి సరిగా లేని వారే ఈ ఘటనలకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నట్లు చెప్పారు. పోలీసు పెట్రోలింగ్‌కు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు. పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరులు, ఎస్ఐలు రఘురాం, తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

పులివెందుల రూరల్ : రోడ్డు భద్రతా నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలని డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా కర పత్రాలను డీఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలలో అతి వేగంగా వెళుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు.

పాఠశాలల్లో, కళాశాలల్లో రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ ప్రసాద్, డీఎం ఉమామహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి


సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం పాపాసాహెబ్‌పేట పంచాయతీ పరిధిలోని బాలుపల్లె, పాపాసాహెబ్‌పేట, కొత్తనరసన్నపల్లె గ్రామాల్లో ఆయన సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. వలంటీర్ల ద్వారా ప్రతి లబ్ధిదారుని గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. మన సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు సిద్ధపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, కో-కన్వీనర్ కళా యాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు సురేంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బరాయుడు, దొండపాటి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు గజ్జల సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీరామిరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రమణారెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు మండల అభివృద్ధికి కృషి


సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : మండల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నమాచుపల్లె పరిధిలోని రుద్రభారతిపేటలో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రభారతిపేటలో తాగునీటి వసతి, సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా జనరల్ ఫండ్ ద్వారా రూ.30 లక్షలతో 412 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే రోజుల్లో 48వ డివిజన్ పరిధిలోని శాటిలైట్ సిటీ, భారతిపేట గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ ఇన్‌చార్జి గిండి మధువర్ధన్‌రెడ్డి, బుజ్జిరెడ్డి, మాదినేని చంటి, శివ, వెంకటప్ప, కేశవ, నాగ దస్తగిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి

వల్లూరు : అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి అన్నారు. వల్లూరు మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో వైస్ ఎంపీపీ గంగయ్య అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండి మరింత మెరుగైన సేవలను అందించాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీఓ జుబేద మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాదికి గృహ ప్రవేశాలు నిర్వహించేలా లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ప్రతినిధులు తరచూ పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేయడానికి తోడ్పాటును అందించాలని ఎంఈఓ లిల్లెమ్మ కోరారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులను అందచేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ సాయిజ్యోతి పేర్కొన్నారు. రైతు గ్రూపులకు సబ్సిడీపై ప్రభుత్వం డ్రోన్లను అంద చేస్తోందని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి, ఈఓపీఆర్‌డీ ప్రసాద్, ఏపీఎం శైలజ, ఏఈలు ప్రతాప్‌రెడ్డి, ముజీబ్, ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచ్‌లు శ్రీనివాసులురెడ్డి, ఓబుల్‌రెడ్డి, కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆర్డీఓను సంప్రదించండి

పులివెందుల టౌన్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా రోడ్ల విస్తరణలో కోల్పోనున్న స్థల, భూముల యజమానులు ఈనెల 21వ తేదీన శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటేశులును కలవాలని ఆర్డీఓ కార్యాలయ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పట్టణంలోని సర్వీసు రోడ్డు నిర్మాణం, విజయ హోమ్స్ నుంచి బస్టాండు, బస్టాండు రోడ్డు నుంచి రాణితోపు, పులివెందుల ప్రభుత్వాసుపత్రి నుంచి ఉలిమెల్ల రింగ్ రోడ్డు సర్కిల్, పులివెందుల వెజిటబుల్ మార్కెట్ నుంచి పార్నపల్లె రింగ్ రోడ్డు వరకు రహదారులు విస్తరణ, అలాగే అంబకపల్లె బైపాస్ రోడ్డు, గాంధీ సర్కిల్, పూలంగళ్ల సర్కిల్, బస్టాండు సర్కిళ్ల విస్తరణ కొరకు భూసేకరణ చేసే నిమిత్తం భూములు, నిర్మాణాలు నష్టపోయే యజమానులు శనివారం ఉదయం 10 గంటల నుంచి తమ ఆధారాలతో హాజరు కావాలని కోరారు.

ఆంధ్రా సీనియర్ జట్టుకు జిల్లా క్రీడాకారిణులు

కడప స్పోర్ట్స్: ఈనెల 29న బరోడాలో నిర్వహించనున్న బీసీసీఐ ఉమన్ వన్డే సీనియర్ విభాగం అంతర్ రాష్ట్రాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రా మహిళల జట్టుకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన ఎస్.ఆర్. శ్రీవరణి (లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్), ఎస్. రోజా (వికెట్ కీపర్), ఎ. శిరీష (ఆల్‌రౌండర్)లు ఆంధ్రా జట్టుకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ (సీఏవైడీ) అధ్యక్షుడు ఎం. భరత్‌రెడ్డి, కార్యదర్శి ఎ. రెడ్డిప్రసాద్, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎస్. ఖాజామైనుద్దీన్‌లు హర్షం వ్యక్తం చేశారు.

సెక్యూరిటీ గార్డు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

కడప రూరల్ : సెక్యూరిటీ గార్డు పోస్టులకు అర్హత కలిగిన మాజీ సైనికులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు నమూనా, నెలసరి వేతనం ఇతర వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కడప.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తును వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని నిర్దేశిత రుసుంతో సంబంధిత సర్టిఫికెట్లను జత చేయాలన్నారు.దరఖాస్తులను ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు కడపలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో స్వయంగా అందజేయాలని సూచించారు.

జగనన్న కాలనీలలో పనులను వేగవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

జమ్మలమడుగు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయించాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ సభా భవనంలో హౌసింగ్ డీఈ విజయ్‌బాబు ఆధ్వర్యంలో మూడు మండలాలకు చెందిన అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు వేగంగా పడుతున్నాయని లబ్ధిదారులు పనులను వేగవంతం చేయించి ఇంటి నిర్మాణాలను పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు. ఆదేవిధంగా కాలనీలలో మౌలిక సదుపాయాలైన నీరు, విద్యుత్ , రోడ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించుకోవాలన్నారు. ప్రస్తుతం అంబవరం సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో పనులను వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగి వేమన జయంతి


యోగి వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మానవత సభ్యులు , ఉపాధ్యాయులు

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో యోగివేమన జయంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం యోగి వేమన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో కలసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవత చైర్మన్ రఘురామిరెడ్డి, మానవత జిల్లా ఉపాధ్యాక్షుడు ఎస్వీ రమణారెడ్డిలు మాట్లాడుతూ యోగివేమన జయంతిని అధికారికంగా జరుపుటకు అనుమతిని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కె గంగాధర్‌రెడ్డి, కోశాధికారి మల్లిఖార్జునరెడ్డి, మేడా రమేష్‌బాబు, ఆర్.రాజవర్ధన్‌రెడ్డిలు ఉపాధ్యాయుడు అంకాల్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం : అభ్యుదయ భావాలు కలిగిన మానవతావాది వేమన అని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పల్లాకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక ఆ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పద్య పఠనం(వేమన పద్యాలు) పోటీలు, వేమన జీవితం, చారిత్రక విశేషాల గురించి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా.జి.వినోద్ కుమార్, తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఎం.లక్ష్మయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : పట్టణంలోని లయోలా పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ విజయ్‌ల ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు లయోలా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సాయి నరేంద్రకుమార్ హాజరై వేమన జీవిత చరిత్ర, ఆయన రచించిన పద్యాలు, నీతి వ్యాఖ్యాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మంచి నడవడిక, మంచి ఆలోచనలతో జీవితాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం అధ్యాపకుడు సాయి నరేంద్రకుమార్‌ను పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి


పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడుగుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మైలవరం(జమ్మలమడుగు రూరల్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం మైలవరం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసి ఇవ్వని హామీలను కూడా అమలు చేశారన్నారు. గత తెలుగుదేశం పాలనలో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిందేమి లేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చుపెట్టిన ప్రతి పైసా ప్రజలకు తెలుసునన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే వేశారన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టేందుకు చంద్రబాబు తిరిగి ప్రజల్లోకి వస్తున్నారని అటువంటి నాయకుడిని నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బి.రామయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మండల కన్వీనర్ దన్నవాడ మహేశ్వరరెడ్డి, దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి, సుబ్బరాయుడు, హాజీబాషా, సుబ్బిరెడ్డి, నరసింహారెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు బడిగించల చంద్రమౌలి, శివగురివిరెడ్డి, రామాంజనేయరెడ్డి, ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాధితులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద వచ్చిన డబ్బులను బాధితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉన్నవారు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గురప్ప, ఉప్పలపాడు యేబు తదితరులు పాల్గొన్నారు.

30 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కడప అర్బన్: కడప నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం సాయిపేటలో ఆటోలో ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సయ్యద్ ఆకుల జిలానీ బాషాను సీఐ సయ్యద్ హాసం, తమ సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 1200 కిలోల బరువున్న 30 బస్తాల ప్రభుత్వరేషన్ బియ్యాన్ని, ఆటోతో పాటు స్వాధీనం చేసుకున్నారు.